# APNGC-SUMMERCAMP HELD AT KAKINADA FROM 30-04-2017 TO 12-05-2017









AP NATIONAL GREEN CORPS

# SUMMER CAMP CELEBRATIONS

## విజ్ఞాన భరితం...వినోద దాయకం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక జగన్నాథపురం ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న వేసవి వినోదం కార్యక్రమం మూడో రోజుకు చేరింది. వ్యక్తిత్వ వికాసం, జ్ఞాపకశక్తి మార్గాలు, కాల నిర్వహణ, ప్రణాళిక, డ్రాయింగ్ స్కిల్స్ సృజనాత్మకత, అంగ్లం, పాట నేర్చుకుందాం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన వివిఎస్‌వి రమణమూర్తి పలు అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగి ఉండాలని తెలిపారు. మనిషి ఆలోచనా విధానంతో సమాజంలో పేరుప్రఖ్యాతులు తీసుకువస్తాయని చెప్పారు. నేడు విజయం సాధించిన వ్యక్తులందరూ ఒకప్పుడు సామాన్యమైన వ్యక్తులేనని తెలిపారు. వివిధ జ్ఞాపకశక్తి సూత్రాలను విద్యార్థులకు వివరించారు. అక్షరాలు, సంఖ్యలు గుర్తించుకోవడం ద్వారా జ్ఞాపకశక్తిని అభివృద్ధి చేసుకునే సోపానాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. విద్యార్థులతో అనేకమైన సమస్యలకు సమాధానాలను చెప్పించారు. విద్యార్థులకు ప్రణాళిక రచన గురించి, డ్రాయింగ్ స్కిల్స్ గురించి, సృజనాత్మక ఇంగ్లీషుపై రమణమూర్తి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయురాలు పి.కాంతాభిలాష 'పాట నేర్చుకుందాం' అనే కార్యక్రమంలో విద్యార్థులకు పాటలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బి.సంపత్ కుమార్, పి.శ్రీరామమూర్తి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


జ్ఞాపకశక్తిపై అవగాహన


శిబిరంలో పాల్గొన్న పిల్లలు

## సైన్స్ జీవకోటి మనుగడకు ఆధారం

### అలరించిన ఇంద్రజాల ప్రదర్శన - ఉత్తేజాన్ని కలిగించిన రెండవ రోజు వేసవి వినోదం





కాకినాడ, పెన్‌పవర్ :స్థానిక జగన్నాథపురం ఎంఎస్ఎన్ చార్టీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ (ఎపిఎన్‌జిసి) నిర్వహిస్తున్న వేసవి వినోదం రెండవ రోజు కార్యక్రమంలో విద్యార్థుల్లో ఉత్తేజాన్ని కలిగించింది. రెండవ రోజు సైన్సు ప్రయోగాలు, ఇంద్రజాల ప్రదర్శన, ఇంగ్లీషు మాట్లాడటంపై శిక్షణను ఇవ్వడం జరిగింది. రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన ప్రముఖ ఇంద్రజాలకుడు బుద్దా శ్రీనివాసు మాట్లాడుతూ సృష్టిలో జీవి మనుగడ సైన్సుపై మాత్రమే ఆధారపడి ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఇంద్రజాల ప్రదర్శన ద్వారా మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, మ్యాజిక్ ట్రిక్స్, కూల్ డ్రింక్స్ తాగటం వలన కలుగు దుష్ఫలితాలు, మద్యం సేవించటం వలన కలుగు నష్టాలు, స్వామీజీలు చేయు మోసాలు వివరించటం జరిగింది. కొన్ని ప్రదర్శనలను విద్యార్థులతో చేయించారు. ఇంగ్లీష్ నిపుణులు పి.సత్తిబాబు స్పోకెన్ ఇంగ్లీష్‌నకు సంబంధించిన కొన్ని విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎన్‌జిసి జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సిహెచ్.శ్రీహరిరావు నాయుడు, ఎమ్ఎస్. సుబ్రహ్మణ్యం, ఎస్.శ్రీనివాస్. 89 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు

03-05-2017

## వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని రిసోర్స్‌పర్సన్ వి.ఎస్.వి. రమణమూర్తి సూచించారు. మంగళవారం స్థానిక జగన్నాథపురం ఎంఎస్ఎన్ ఛారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఏపీ నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వినోదం కార్యక్రమంలో మూడో రోజూ వ్యక్తిత్వ వికాసం, జ్ఞాపకశక్తి మార్గాలు, కాల నిర్వహణ- ప్రణాళిక, చిత్రలేఖనం, సృజనాత్మక ఆంగ్లం, పాట నేర్చుకుందాం అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మంచి ఆలోచన సమాజంలో గుర్తింపు తెస్తుందన్నారు. జ్ఞాపకశక్తి సూత్రాలను వివరించారు. ఉపాధ్యాయురాలు పి.కాంతాభిలాష పాట నేర్చుకుందాం అనే అంశంలో భాగంగా నమో నమో ప్రియ భారత ధరణి అనే గేయాన్ని నేర్పించారు. కార్యక్రమంలో ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ జిలా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బి.సంపత్‌కుమార్, పి.శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న రమణమూర్తి

ఆంధ్రజ్యోతి

06-05-2017

## సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### • ఎంఎస్ఎన్ చార్టీస్ హెచ్ఎం కేసరి శ్రీనివాసరావు

కాకినాడ (ఆంధ్రజ్యోతి): ఒక్క నిమిషం కోల్పోతే తిరిగి రాదని, అందువల్ల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జగన్నాథపురం ఎంఎస్ఎన్ చార్టీస్ ప్రధానోపాధ్యాయుడు, నేషనల్ గ్రీన్‌కోర్ జిల్లా కో-ఆర్డినేటర్ కేసరి శ్రీనివాసరావు విద్యార్థులకు హితబోధ చేశారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృథా చేస్తుంటారని, అలా కాకుండా ఏ స్కూలులో వేసవి వినోదం పేరిట విజ్ఞాన కార్యక్రమాలు నేర్పిస్తున్నారో అక్కడకు వెళ్లి నచ్చిన అంశాల్లో తర్ఫీదు పొందాలన్నారు. తమ స్కూలులో ఈ నెల 1 నుంచి 12 వరకు పిల్లలకు వివిధ అంశాల్లో వినోద కార్యక్రమాలను నేర్పిస్తున్నామన్నారు. వీటిని ఎంతో మంది విద్యార్థులు వినియోగించుకుంటున్నారన్నారు. కాగా చార్టీస్‌లో ఆరో రోజైన శుక్రవారం ఏటీడీపీ బాధ్యుడు, యోగా నిపుణుడు వేదంగి చిట్టిబాబు విద్యార్థులకు యోగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, సూక్ష్మ పరిశీలన అభివృద్ధి చెందుతుందన్నారు. క్రమం తప్పకుండా యోగా చేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. అనంతరం విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్ శిక్షణ ఇచ్చారు. రిసోర్స్‌పర్సన్లుగా పి.దేవి, ఎస్. శ్రీనివాస్ వ్యవహరించగా ఉపాధ్యాయుడు వి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు యోగాసనాలు నేర్పిస్తున్న చిట్టిబాబు